# ఉపవాచకం- 9వ తరగతి

## 1.న్యాపతి సుబ్బారావు

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం :

**1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

అ) సుబ్బారావుగారు 1893 నుండి 1899 వరకు శాసన సభ్యునిగా ఉన్నారు.

ఆ) 1914లో ఆంధ్రమహాసభకు అధ్యక్షుడు అయ్యారు.

ఇ) 1856లో ఆయన జన్మించారు.

ఈ)1885లో కాంగ్రెస్ ఆవిర్భావసభలో పాల్గొన్నారు.

జ. 【ఇ】【ఈ】【అ】【ఆ】

2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) 1897లో వివేకానంద స్వామికి స్వాగతం పలికారు.

ఆ) 1914లో కోస్తా జిల్లాల్లో పర్యటించారు.

ఇ) 1941లో జీవితాన్ని చాలించారు.

ఈ)1917లో ఆంధ్రులకు ప్రత్యేక సర్కిల్ ఏర్పాటుచేసారు.

జ. 【అ】【ఆ】【ఈ】【ఇ】

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. న్యాపతి సుబ్బారావుగారి పాత్ర స్వభావం వ్రాయండి.**

జ. ఆయన పేదరికంలో గడిపారు. పట్టుదల గల మనిషి. అందుకే ఉపాధ్యాయుడిగా చేరినా న్యాయశాస్త్రం చదివి న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నాడు. ఆయన సంఘసంస్కరణాభిలాష కలవాడు. స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. కార్యనిర్వహణాదీక్ష, సామర్థ్యము, పట్టుదల చాలా ఎక్కువ. అసాధ్యమైన కార్యాలను కూడా ఆయన సునాయాసంగా పూర్తిచేసాడు. ఆయన సాహిత్యాభివృద్ధిని కోరుకొనే సాహితీవేత్త. ఆయన దేశ సేవాతత్పరుడు.

**2. న్యాపతి సుబ్బారావుగారి బాల్యం, విద్యాభ్యాసం వ్రాయండి.**

జ. న్యాపతి సుబ్బారావుగారు 1856 జనవరి 14న నెల్లూరులో జన్మించారు. వీరరాఘువరావు, రంగమ్మగార్లు ఆయన తల్లిదండ్రులు. ఆయన చిన్నతనంలోనే ఆ కుటుంబం రాజమండ్రికి వచ్చి స్థిరపడింది. ఆయన బాల్యమంతా పేదరికంలో గడిచింది. వీధి దీపాల వెలుగులో చదువుకున్నారు. మద్రాసులో బి.ఎ. పాసయ్యారు.

**3. సుబ్బారావుగారి సంఘసంస్కరణ సాహిత్య సేవ గురించి వ్రాయండి.**

జ. వీరేశలింగం పంతులుగారు తలపెట్టిన వితంతు వివాహాలకు సహకరించారు. స్త్రీ విద్యను ప్రోత్సహించారు. పురమందిర నిర్మాణానికి సహాయము చేసారు. 1878లో కొందరు మిత్రులతో కలిసి "ది హిందూ" అనే ఆంగ్ల దిన పత్రికను స్థాపించారు. తెలుగులో చింతామణి పత్రికనూ ఇంగ్లీషులో ఇండియన్ ప్రోగ్రస్ పత్రికను స్థాపించి నిర్వహించారు.. చింతామణి పత్రికలో తెలుగు నవలల పోటీ పెట్టారు. ఉత్తమనవలా రచనను ప్రోత్సహించారు. భగవద్గీతను ముద్రించి విద్యార్థులకు ఉచితంగా పంచిపెట్టారు.

★★★★★★★

## 2. దేశభక్త కొండ వేంకటప్పయ్య

అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

### 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.

ఆ) 1921లో కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగాయి.

ఇ) 1887లో కాంగ్రెస్ 3వ మహాసభలు జరిగాయి.

ఈ)1930లో ఉప్పు సత్యాగ్రహం జరిగింది.

జ. [ఆ] [ఈ] [అ] [ఇ]

### 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) 1933లో గాంధీజీ ఆంధ్రాలో పర్యటించారు.

ఆ) 1949లో ఆగస్ట్ 15న వెంకటప్పయ్య గారు పరమపదించారు.

ఇ) 1927లో సైమన్ కమిషన్ వచ్చింది.

ఈ)1866లో వెంకటప్పయ్యగారు జన్మించారు.

జ. [ఈ] [ఇ] [అ] [ఆ]

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. కొండ వేంకటప్పయ్యగారి పాత్ర స్వభావం వ్రాయండి.**

జ. కొండ వేంకటప్పయ్య గారికి నాటకరంగం అంటే ఇష్టం. స్త్రీ పాత్రలు పోషించటం అంటే మరీ ఇష్టం. స్వతంత్రమైన వృత్తి కనుక న్యాయవాద వృత్తి అంటే ఆయనకిష్టం. ఆయన నిజాయితీ, నిబద్ధత కలవాడు. తను కష్టపడి సంపాదించిన డబ్బును ఇతరులకు సహాయంగా ఇచ్చే సహృదయం కలవాడు, సంఘసంస్కరణాభిలాషి, దేశ సేవాతత్పరుడు, ఆయన మంచి రచయిత, సత్ ప్రవర్తన, సత్యనిరతి కలవాడు..

**2. కొండ వేంకటప్పయ్యగారి బాల్యం, విద్యాభ్యాసం వ్రాయండి.**

జ. కొండ వేంకటప్పయ్యగారు 1866 ఫిబ్రవరి 22న గుంటూరులో జన్మించారు. బుచ్చమ్మ, కోటయ్యలు వారి తల్లిదండ్రులు, చిన్నతనం పేదరికంలోనే గడిచింది. పాత గుంటూరులో వారి ప్రాథమిక విద్య సాగింది. గుంటూరు మిషన్ పాఠశాలలో చదివేటప్పుడే నాటక రంగంలోకి ప్రవేశించారు. మద్రాస్లోని క్రైస్తవ కళాశాలలో ఉన్నత విద్య పూర్తి చేసారు. ఆయన బి.ఎల్. చదివారు. తను చదువుకునే రోజుల్లో బడిపిల్లలకు ట్యూషన్ చెప్పి నెలకు రూ. 7లు సంపాదించేవారు. ఆర్థికంగా బాధపడుతున్నా తన స్నేహితునికి నెలనెలా ఆ డబ్బులు ఇచ్చేవారు.

**3. కొండ వేంకటప్పయ్యగారి సంఘసంస్కరణ, దేశభక్తి గురించి వ్రాయండి.**

జ. కొండ వేంకటప్పయ్యగారు తన ఇంటిలోనే వయోజన స్త్రీలకు చదువు చెప్పడానికి, చేతివృత్తులు నేర్పటానికి ఒక పాఠశాల ప్రారంభించారు. అదే ఉన్నవ లక్ష్మీబాయమ్మ నిర్వహించిన శారదానికేతనం. ఆ పాఠశాలకు తన ఆస్తిని అమ్మి 10,000 ఇచ్చారు. గొల్లపూడి సీతారామశాస్త్రి ప్రారంభించిన వినయాశ్రమానికి కూడా పెద్ద మొత్తంలో విరాళమిచ్చిన దేశభక్తుడాయన. తిలక్ స్వరాజ్య నిధికి వేలాది రూపాయలను విరాళాలుగా సంపాదించి ఇచ్చారు. పన్నుల నిరాకరణ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. సైమన్ గోబ్యాక్, ఉప్పు సత్యాగ్రహము, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుకు వెళ్ళారు. ఆయన దేశ సేవాతత్పరతకు గాంధీజీ ఆనందించి శ్లాఘించారు.

★★★★★★★

## 3. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు

అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం :

### 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) 1914లో ఆంధ్రపత్రిక దినపత్రికయింది.

ఆ) 1907లో సూరత్ కాంగ్రెసు సభలకు వెళ్లారు.

ఇ) 1908లో ఆంధ్రపత్రిక ప్రారంభించారు.

ఈ)1899లో అమృతాంజనం తయారుచేశారు.

జ. 【ఈ】【ఆ】【ఇ】【అ】

### 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) 1930లో శాసనోల్లంఘున ప్రారంభించారు.

ఆ) 1867లో ఆయన జన్మించారు.

ఇ) 1938లో మరణించారు.

ఈ)1924 - 34 మధ్య కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడయ్యారు.

జ. 【ఆ】【ఈ】【అ】【ఇ】

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. కాశీనాథుని నాగేశ్వరరావు గారి బాల్యం, విద్యాభ్యాసం వ్రాయండి.**

జ. కాశీనాథుని నాగేశ్వరరావుగారు 1867 మే 1న కృష్ణాజిల్లా ఎలకుర్రులో జన్మించారు. శ్యామలాంబ, బుచ్చయ్యలు తల్లిదండ్రులు. ఆయనకు పెద్దలు పెట్టిన పేరు నాగలింగం. కాలక్రమేణా అది నాగేశ్వరరావుగా మారింది. ఆయనకు చదువన్నా, వ్యాపారమన్నా ఇష్టమే. తండ్రి సంస్కృతం చదివించాలనుకొన్నారు. తల్లి ఇంగ్లీషు చదివించాలనుకొంది. చివరికి ఆమె మాటే నెగ్గింది. ఆయన బందరులోని హిందూ హైస్కూల్లో 11వ తరగతి పాసయ్యాడు. ఇంటర్ పూర్తి చేశాడు. మద్రాసులో డిగ్రీ చదివారు. వ్యాపారం చేయాలనుకొన్నారు.

**2. నాగేశ్వరరావుగారి దేశభక్తిని వివరించండి.**

జ. అమృతాంజనం వ్యాపారంలో వచ్చిన డబ్బుని దేశసేవకే వినియోగించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. 1908లో ఆంధ్రపత్రిక ప్రారంభించారు. ఆనాటి భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, మొదటి ప్రపంచ యుద్ధాన్ని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని తన పత్రికలో ప్రతిబింబింపచేశారు. తెలుగు ప్రాంతంలో తిరిగి ప్రజలను సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనేలా చైతన్యపరిచారు. స్వతంత్ర వీరులకు ఆర్థిక సహాయం చేశారు. టంగుటూరివారి పత్రికకు పేపరందించారు. శాసనోల్లంఘున, ఉప్పు సత్యాగ్రహాలలో పాల్గొని జైలుకు వెళ్లారు. శ్రీబాగ్ ఒప్పందం ఆయన గృహంలో జరిగింది. వేముల కూర్మయ్యను చదివించారు.

**3. కాశీనాథుని నాగేశ్వరరావుగారి స్వభావం వ్రాయండి.**

జ. ఆయన దేశభక్తుడు. పరోపకార స్వభావం కలవాడు. ధైర్యవంతుడు. పత్రికా నిర్వాహకుడు, వ్యాపారవేత్త, సాహితీవేత్త, స్వాతంత్ర్యోద్యమ కార్యకర్త, నాయకుడు.

★★★★★★★

## 4. ఉన్నవ దంపతులు (లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మ)

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

### 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) 1930లో ఉన్నవ వారు శాసనోల్లంఘునలో పాల్గొన్నారు.

ఆ) 1921లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు.

ఇ) 1943లో అరెస్టయ్యారు.

ఈ) 1918లో పాఠశాల ప్రారంభించారు.

జ. [ఈ] [ఆ] [అ] [ఇ]

### 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) 1882లో ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు జన్మించారు.

ఆ) 1956లో ఆమె తనువు చాలించారు.

ఇ) 1958లో ఆయన అస్తమించారు.

ఈ)1877లో లక్ష్మీనారాయణగారు జన్మించారు.

జ. [ఈ] [అ] [ఆ] [ఇ]

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. ఉన్నవ లక్ష్మీబాయమ్మగారి బాల్యం గురించి వ్రాయండి.**

జ. ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు, గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి తాలూకాలోని అమీనాబాద్ గ్రామకరణమైన నడింపల్లి సీతారామయ్య, లక్ష్మీదేవమ్మలకు చివరి సంతానంగా జన్మించారు. ఆమె 1882లో జన్మించారు. అమీనాబాద్లో ఆమె బాల్యం గడిచింది. అక్కడి ప్రాథమిక పాఠశాలలోనే ఆమె విద్యాభ్యాసం గడిచింది. ఆమెకు 10వ ఏటనే ఆమె బావ లక్ష్మీ నారాయణతో వివాహమైంది.

**2. ఉన్నవ లక్ష్మీబాయమ్మగారి దేశ సేవను గూర్చి వ్రాయండి.**

ఆమె మహిళా సేవకు తన జీవితం అంకితం చేశారు. చిన్నతనంలోనే భర్తను కోల్పోయిన స్త్రీలకు వివాహాలు చేయించారు. ఉన్నవ దంపతులను వెలివేశారు కూడా. శారదానికేతన్ లో లక్ష్మీబాయమ్మ బాలికలకు కథలు, అల్లికలు చెప్పేవారు. అక్కడ తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, హిందీ నేర్పేవారు. చేతివృత్తులు నేర్పారు. సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. 1930లో శాసనోల్లంఘునలో పాల్గొన్నారు. అరెస్టయ్యారు. కల్లుపాకల దగ్గర పికెటింగులు చేశారు.

**3. ఉన్నవ లక్ష్మీనారాయణ గారి స్వభావం వ్రాయండి.**

జ. లక్ష్మీనారాయణగారు సహృదయులు. సౌజన్యమూర్తి మహాత్ముడి మార్గాన్ని మనసారా విశ్వసించిన వ్యక్తి. త్యాగమూ సేవా అనే రెండు మాటల్ని తన జీవితంగా మలుచుకొన్న మహానుభావుడు లక్ష్మీనారాయణగారు. ఆయన న్యాయవాదిగా ఉంటూనే సంఘసంస్కరణ చేసిన సంఘ సంస్కరణాభిలాషి. ఆయన తన రచనలతో దీనజనోద్ధరణకు కృషి చేశారు. కులవ్యవస్థను నిరసించారు.

★★★★★

# 5. దేశబాంధవి దువ్వూరి సుబ్బమ్మ

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

## 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) దువ్వూరి సుబ్బమ్మగారు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

ఆ) ఆమె ద్రాక్షారామంలో జన్మించారు.

ఇ) ఆమె క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.

ఈ)1920లో మొదటిసారి జైలుశిక్ష అనుభవించారు.

జ. [ఆ] [ఈ] [అ] [ఇ]

## 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) దువ్వూరి సుబ్బమ్మగారు 10 సంవత్సరాల వయస్సులో భర్తను కోల్పోయారు.

ఆ) ఆమె ద్రాక్షారామంలో జన్మించారు.

ఇ) ఆమె 1964లో పరమపదించారు.

ఈ)ఆ బాల్యవితంతువు అనర్గళంగా ఉపన్యసించేది.

జ. [ఆ] [అ] [ఈ] [ఇ]

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. దువ్వూరి సుబ్బమ్మగారి బాల్యం, విద్యాభ్యాసం వ్రాయండి.**

జ. దువ్వూరి సుబ్బమ్మగారు 1881 నవంబరు 15వ తేదీన తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామంలో జన్మించారు. ఆమె తండ్రి మల్లాది సుబ్బావధానిగారు. ఆమెకు పదేళ్ల వయసులోనే వివాహం జరిగింది. ఆమె భర్త దువ్వూరి వెంకటప్పయ్య ఆయన మరణించాడు. ఆమె బాల వితంతువయింది. ఆమె నిరుత్సాహ పడలేదు. చల్లపల్లి వెంకటశాస్త్రి దగ్గర తెలుగు, సంస్కృతం చదువుకొన్నది. రెండు భాషలలో పాండిత్యం సంపాదించింది. బ్రిటిషు ప్రభుత్వ దుర్మార్గాలనెండగట్టింది.

**2. దువ్వూరి సుబ్బమ్మగారి సేవా తత్పరత గురించి వ్రాయండి.**

జ. దువ్వూరి సుబ్బమ్మగారు విదుషీమణి. ఆమె ఆంగ్ల ప్రభుత్వాన్ని విమర్శించేది. ప్రసంగం మధ్యలో పద్యాలు, శ్లోకాలు చెబుతూ అలరించేది, చిలకమర్తి పద్యాలు, గరిమెళ్ల పాటలూ పాడుతూ సభ్యులను ఉత్తేజపరిచేది. ఆమె బాలికా పాఠశాల స్థాపించింది. బాలికలకు ఉచిత భోజన వసతులు కల్పించింది. ఆమె 1920లో మొదటిసారిగా అరెస్టయ్యారు. ఉప్పుసత్యాగ్రహం, శాసనోల్లంఘున ఉద్యమం, వ్యక్తి సత్యాగ్రహాలలోనూ పాల్గొన్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. జైలుశిక్ష అనుభవించారు.

**3. దువ్వూరి సుబ్బమ్మగారి స్వభావం వ్రాయండి.**

జె. దువ్వూరి సుబ్బమ్మగారు మంచి విద్వాంసురాలు, ధైర్యవంతురాలు, నిరాడంబరంగా జీవించేవారు. ఆమె ఎలాంటి సమస్యనైనా పరిష్కరించేవారు. ఆమె సర్వ సమర్థురాలు. పెద్దాడ కామేశ్వరి గారిని కొడుతుంటే పోలీసులను ఎదిరించి, చీవాట్లు పెట్టిన ధీమంతురాలామె.

★★★★★★★

# 6. అయ్యదేవర కాళేశ్వరరావు

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

**1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

అ) అయ్యదేవర కాళేశ్వరరావుగారు వివాహమయ్యాక 3వ ఫారంలో చేరారు.

ఆ) ఆయన ఎఫ్.ఏ. ప్రథమ శ్రేణిలో పాసయ్యారు.

ఇ) ఆయన ప్రాథమిక విద్య నందిగామలో పూర్తయింది.

ఈ) ఆయన మెట్రిక్ ప్రథమ శ్రేణిలో పాసయ్యారు.

2. 【ఇ】【అ】【ఈ】【ఆ】

**2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

అ) విజయవాడ శాసనసభకు 5 సార్లు ఎన్నికయ్యారు.

ఆ) 1917లో కాంగ్రెసు సభ్యుడయ్యారు.

ఇ) 1962లో పరమపదించారు.

ఈ)1906లో దళితుల పాఠశాల నిర్వహించారు.

జ. 【ఈ】【ఆ】【అ】【ఇ】

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. కాళేశ్వరరావు గారి బాల్యం, విద్యాభ్యాసం గురించి వ్రాయండి.**

జ. అయ్యదేవర కాళేశ్వరరావుగారు కృష్ణా జిల్లాలోని నందిగామలో 1882 జనవరి 22వ తేదీన జన్మించారు. ఆయన బాల్యం నందిగామలోనే గడిచింది. అక్కడే ఇంగ్లీషు బడిలో చదివారు. 9వ ఏట ప్రైమరీ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆయన ఏక సంధాగ్రాహి. ఒకసారి విన్నది మరచిపోయేవారు కాదు. హైస్కూల్ చదువుకు బందరుకానీ, బెజవాడకానీ పంపడానికి వారి తల్లిదండ్రులంగీకరించలేదు. అందుచేత 1894 వరకు నందిగామలోనే ఉండిపోయారు. 14వ ఏట వివాహమైంది. 1894 జూన్లో మూడవ ఫారంలో బందరులో చేరారు. అక్కడ నెలవారీ పరీక్షలలో మొదటి స్థానం వచ్చింది. 1897లో మెట్రిక్ ప్రథమశ్రేణిలో పాసయ్యాడు. 1899 ఎఫ్.ఏ. కూడా ప్రథమశ్రేణిలో పాసయ్యాడు. ఆయనకు ఇంజనీరింగ్ చదవాలని ఉండేది. కానీ, తండ్రి ఆజ్ఞతో బందరులోనే బి.ఏ. చదివాడు. 1901లో బి.ఏ. లో ఆయన స్వర్ణ పతకం పొందారు.

**2. అయ్యదేవర కాళేశ్వరరావుగారి దేశ సేవను వివరించండి.**

జ. మహాత్మాగాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్యోద్యమంలోకి ప్రవేశించారు. సహాయనిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. వందేమాతర ఉద్యమస్ఫూర్తితో పెద్ద నిధి సేకరించారు. సంఘ సంస్కరణకు, అస్పృశ్యతా నివారణకు ఉద్యమించారు. దళిత విద్యార్థుల కోసం రాత్రి పాఠశాలలు నడిపారు. వితంతు వివాహాల సభలలో పాల్గొన్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. 1917లో విజయవాడలో ప్రథమ ఆది ఆంధ్ర మహాసభ ఆయన ధన సహాయంతోనే నడిపారు. స్వరాజ్య పత్రికలో 'అరే ఫిరంగీ, క్రూర వ్యాఘ్రమా!' వ్యాసం వ్రాశారు. దానితో ఆయన అరెస్టయ్యారు. 2 సం||లు జైలు శిక్ష అనుభవించారు. 800 గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పరిచారు. న్యాయవాద వృత్తిని వదిలి పూర్తిగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1926, 1936, 1946, 1955లలో విజయవాడ నుండి శాసన సభ్యులయ్యారు. అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. జైలు శిక్షలను అనుభవించారు. 1930లో విజయవాడ మున్సిపల్ ఛైర్మన్ అయ్యారు. విజయవాడకు విద్యుత్ ఆయనే వేయించారు. విజయవాడలో అనేక భవనాలు, అనేక సౌకర్యాలు ఆయన హయాంలోనే ఏర్పడ్డాయి.

**3. అయ్యదేవర కాళేశ్వరరావుగారి స్వభావం వ్రాయండి.**

జ.ఆయనకు తెలుగంటే ఇష్టం. తెలుగువారంటే గౌరవం, తెలుగువారి ఔన్నత్యాన్ని జాతీయ స్థాయిలో చాటారు. దేశభక్తి ఎక్కువ. స్వాతంత్ర్యోద్యమంలో తన సర్వస్వం ధారపోశారు. తన జీవితాన్ని దేశసేవకే అంకితం చేశారు. తండ్రిగారిని గౌరవించే స్వభావం కలవారు. స్వతంత్ర జీవితం గడపడం ఇష్టం.

★★★★★★★★★

# 7. కడప కోటిరెడ్డి, రామసుబ్బన్న దంపతులు

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

## 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) కోటిరెడ్డి ఇంగ్లాండు వెళ్లి బారిస్టరు చదివాడు.

ఆ) మద్రాసులో బి.ఏ. చదివాడు.

ఇ) ప్రాక్టీసు ప్రారంభించాడు.

ఈ) పల్లెటూరిలోనే బాల్యం గడిచింది.

జ. 【ఈ】【ఆ】【అ】【ఇ】

## 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) రామసుబ్బమ్మగారు 1938లో కడపజిల్లా బోర్డు అధ్యక్షురాలయ్యారు.

ఆ) 1917లో ఆమెకు వివాహమయ్యింది.

ఇ) ఆమె క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.

ఈ) 1940లో జైలుశిక్ష అనుభవించారు.

జ. 【ఆ】【అ】【ఈ】【ఇ】

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. కడప కోటిరెడ్డి బాల్యం, విద్యాభ్యాసం గురించి వ్రాయండి.**

ఆయన చిత్తూరు జిల్లా మదనపల్లె తాలూకా, నారాయణ చెరువు గ్రామంలో జన్మించారు. 1886లో జన్మించారు. వారి తల్లిదండ్రులు నాగమ్మ, సిద్ధారెడ్డి, కోటిరెడ్డిగారి పూర్తిపేరు 'కోటిరెడ్డిగారి కోటిరెడ్డి, ఆయనకు చిన్నతనం నుండీ రామాయణ, భారతాలంటే ఇష్టం. ఆయన బాల్యం పల్లెటూరిలోనే గడిచింది. ఉన్నత చదువుకోసం మద్రాసు వెళ్లారు. బి.ఏ. పాసయ్యారు. ఇంగ్లాండ్లో న్యాయశాస్త్రం చదివారు. బారిస్టరై తిరిగి వచ్చారు.

**2 . రామసుబ్బమ్మగారి సేవాతత్పరత గురించి వ్రాయండి.**

జ. ఆమె తన భర్త కోటిరెడ్డి వద్ద ఆంగ్లం నేర్చుకొన్నారు. అనర్గళంగా ఆంగ్లం మాట్లాడేవారు. ఆమె భర్త ప్రోత్సాహంతో స్వరాజ్య ఉద్యమంలోకి ప్రవేశించారు. ఆమెకు స్వాతంత్ర్యోద్యమంతో బలమైన అనుబంధం ఏర్పడింది. సైమన్ కమిషన్ వ్యతిరేకోద్యమంలో పాల్గొన్నారు. టంగుటూరి ధైర్యాన్ని చూశారు. 1938లో కడప జిల్లా బోర్డు అధ్యక్షురాలయ్యారు. క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా ఆ పదవికి రాజీనామా చేశారు. 1940లో మహిళా సంఘం స్థాపించారు. మహిళా కళాశాల స్థాపనకు ఉద్యమించారు. లక్షరూపాయిలు విరాళమిచ్చారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. అరెస్టయ్యారు, అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. అనేక సార్లు అరెస్టయ్యారు. అనేక కఠిన కారాగార జైలు శిక్షలననుభవించారు.

**3. కోటిరెడ్డిగారి స్వభావం వ్రాయండి.**

జ. కోటిరెడ్డిగారు ధీశాలి. సత్యాగ్రాహి, అహింసావాది. శాంతిమార్గావర్తి ఉన్నతమైన ఆలోచన కలవాడు. ఉత్తమ భావాలు కలవాడు. సత్యంపైన, ధర్మంపైన అమిత విశ్వాసం కలవాడు. మానవత్వం నమ్మె మనిషి, కష్టించి పనిచేసే స్వభావం కలవాడు. అందర్నీ ప్రేమించేతత్వం కలవాడు. స్వేచ్ఛను ఇష్టపడే మనిషి. ధైర్యసాహసాలు కలవాడు.

★★★★★★

## 8. స్వరాజ్య సమరశీలి దరిశి చెంచయ్య

**★అవగాహన - ప్రతిస్పందన**

సంఘటన క్రమం:

**1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

1. అ) చెంచయ్య గదర్ పార్టీ సభ్యుడయ్యాడు.

ఆ) 1915లో చెంచయ్యను మిలటరీ కోర్టులో నిలబెట్టి ప్రశ్నించారు.

ఇ) 1913లో గదర్పార్టీ ఆవిర్భవించింది.

ఈ) విప్లవ వీరుల్ని బ్రిటిషు ప్రభుత్వం పట్టుకొంది.

జ. 【ఇ】【అ】【ఈ】【ఆ】

**2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

అ) చెంచయ్యను 1919లో జైలు నుండి విడుదల చేశారు.

ఆ) ఆయన 1890లో జన్మించారు.

ఇ) ఆయన 1964లో మరణించారు.

ఈ)1915లో ఆయనను మిలటరీ కోర్టులో నిలబెట్టారు.

జ. 【ఆ】【ఈ】【అ】【ఇ】

**★వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**◆ప్రశ్నలు జవాబులు:**

**1. దరిశి చెంచయ్యగారి బాల్యం, విద్యాభ్యాసం గురించి వ్రాయండి.**

జ. దరిశి చెంచయ్యగారు 1890లో ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో ఒక నిరుపేద వైశ్య కుటుంబంలో జన్మించారు. బాగా చదువుకోవాలని, తహశీల్దారు ఉద్యోగం చేయాలనేది ఆయన చిన్ననాటి కోరిక. ఒంగోలు, మద్రాసులలో చదువుకొన్నారు.. ఉన్నత విద్యకోసం అమెరికా వెళ్లారు. అక్కడ సెలవు రోజులలో కష్టపడి పనిచేస్తూ, డబ్బు సంపాదిస్తూ వ్యవసాయ శాస్త్రం చదివారు. చెంచయ్యగారు బాల్యంలోనే బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాలకు ఆకర్షితులయ్యారు. లాలాహరిదయాళ్ పరిచయంతో స్వాతంత్ర్యోద్యమ కాంక్ష మరింతగా పెరిగింది. కత్తిసాము, బాక్సింగ్, కుస్తీ, తుపాకీ కాల్చడంలోనూ, చదువుకొనే రోజులలోనే శిక్షణ పొందారు. లోగన్ కాలేజీలో వ్యవసాయ శాస్త్రంలో బి.యస్.సి. పూర్తి చేశారు.

**2. చెంచయ్యగారి ఉద్యమ జీవితం గురించి వివరించండి.**

జ. 1913 జులై 15న సోహన్ సింగ్ భాక్నా పట్టుదలతో గదర్పార్టీ ఆవిర్భవించింది.. గదర్ అంటే తిరుగుబాటు, భారత స్వాతంత్ర్యం కోసం విదేశాలలో జరిగిన పోరాటాలలో గదర్ ప్రముఖ పాత్ర వహించింది. చెంచయ్య కూడా గదర్ పార్టీ సభ్యుడయ్యారు. శారీరకంగా దృఢంగా తయారై స్వాతంత్ర్య పోరాటానికి సంసిద్ధులయ్యారు. క్రమంగా గదర్ పార్టీ అమెరికాలో శక్తివంతమైంది. మనదేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఆయుధాలు సమకూర్చుకొంది. మొదట బర్మాను ఆక్రమించాలని గదర్ వీరులు బయల్దేరారు. అది బ్రిటిష్ ప్రభుత్వానికి తెలిసింది. విప్లవ వీరులను పట్టుకొంది. 1915లో చెంచయ్యను మిలటరీ కోర్టులో నిలబెట్టారు, ప్రశ్నించారు. రోజుల తరబడి క్రూరంగా హింసించారు. విపరీతంగా కొట్టారు. శరీరమంతా రక్తమయమయింది. అయినా పెదవి విప్పలేదు. జైలు జీవితం చాలా దుర్భరమయింది. డిటెన్యూగానే 4% సంవత్సరాలు నిర్బంధించారు. అనేక జైళ్లు తిప్పారు. అయినా ఏ రహస్యమూ తెలియలేదు. చివరికి 1919లో చెంచయ్యని విడుదలచేశారు. 1940లో మద్రాసు సింప్సన్ కార్మిక సంఘానికి నాయకుడయ్యాడు. 'సమ్మె చేయించాడు. అరెస్టయ్యాడు. స్వాతంత్ర్యం వచ్చినా ఆయనకు జైలు జీవితం తప్పలేదు. **3. చెంచయ్య స్వభావం వ్రాయండి.**

జ. దరిశి చెంచయ్య గొప్పదేశ భక్తుడు. వ్యవసాయ శాస్త్రవేత్త. గదర్ పార్టీ సభ్యుడు, ధీశాలి, జైళ్లలో దారుణ హింసలు. అనుభవించాడు. అయినా పెదవి విప్పలేదు. రహస్యాలు చెప్పలేదు. మొండి పట్టుదల కలవాడు. భూదేవి కంటే ఓర్పు కలవాడు.

★★★★★★

# 9.పొణకా కనకమ్మ

**★అవగాహన - ప్రతిస్పందన**

**సంఘటన క్రమం:**

## 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) కామమ్మగారు వడికిన సన్నని నూలును గాంధీగారు మెచ్చుకొన్నారు.

ఆ) గాంధీగారిని కనకమ్మ, వాళ్ల అమ్మగారు కలుసుకొన్నారు.

ఇ) పొట్లపూడి రాట్నం పెట్టిలో కనకమ్మగారు నూలు వడకడం నేర్చారు.

ఈ) 1918లో గాంధీగారు పొట్లపూడిలో రాట్నం పెట్టమన్నారు.

జ. 【ఈ】【ఇ】【ఆ】【అ】

## 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) 1923లో నెల్లూరులో కస్తూరిదేవి విద్యాలయం స్థాపించారు.

ఆ) 1919లో గాంధీజీ మద్రాసు వచ్చారు.

ఇ) 1936లో ఆమె రమణమహర్షి దర్శనం చేసారు.

ఈ)1913లో సుజన రంజనీ సమాజం స్థాపించారు.

జ. 【ఈ】【ఆ】【అ】【ఇ】

**★వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**◆ప్రశ్నలు జవాబులు:**

**1. కనకమ్మగారి బాల్యం, విద్యాభ్యాసం గురించి వ్రాయండి.**

జ. పొణకా కనకమ్మగారు నెల్లూరు జిల్లాలోని మినగల్లు గ్రామంలో 1892 జూన్ 10వ తేదీన జన్మించారు. మరుపూరు కొండారెడ్డి, కామమ్మలు ఆమె తల్లిదండ్రులు. పొణకా సుబ్బరామిరెడ్డితో ఆమెకు చిన్నతనంలోనే వివాహమయింది. బాల్యంలో చదువుకోవడానికి అవకాశం లేకపోయింది. పెళ్లయ్యాక పట్టుదలతో చదువుకొంది. పాండిత్యం సంపాదించింది. పద్యరచన, వ్యాస రచనలలో మంచి ప్రావీణ్యం సంపాదించింది.

**2. పొణకా కనకమ్మగారి సేవల గురించి వ్రాయండి.**

జ. భారత స్వాతంత్ర్య పోరాట వీరులకు కనకమ్మగారిల్లే వేదిక, విప్లవవీరులూ, శాంతికాముకులూ అందరూ ఆమెను అభినందించేవారు. బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసంతో ఆమె స్వాతంత్ర్యోద్యమం వైపు ఆకర్షితురాలైంది. ఆమె సంఘసంస్కరణ కూడా చేసేది. 'సుజనరంజనీ సమాజం' ఆమె స్థాపించింది. దానికి అనుబంధంగా 'వివేకానంద గ్రంథాలయం' ఆరంభించింది. ఆమె చాలా సంస్థలు స్థాపించింది. ఆ రోజులలో జీవహింసను వ్యతిరేకిస్తూ పెద్ద పోరాటం చేశారు. అస్పృశ్యతా నిర్మూలనోద్యమం నడిపారు. దళిత వాడలో ఇన్ఫ్లూయంజా అనే జ్వరం వచ్చినపుడు కనకమ్మ, ఆమె భర్త, ఆమె తల్లి సేవలు చేశారు. ఆర్థిక సహాయం కూడా చేశారు. స్వదేశీ సంఘమనే కార్ఖానాను స్థాపించింది. హోంరూల్ ఉద్యమం ప్రచారం చేసింది. స్వాతంత్ర్య సమర యోధుల శిక్షణా సంస్థ పొట్లూరులో సొంతధనంతో ఏర్పరచింది. రాయలసీమలో క్షామం, నెల్లూరులో తుఫాను వచ్చినపుడు అహర్నిశలూ శ్రమించింది. నెల్లూరులో కస్తూరి దేవి విద్యాలయం స్థాపించింది. ఇలా ఆమె అనేక రకాల సేవలు చేశారు.

**3. కనకమ్మగారి స్వభావం వ్రాయండి.**

జ. ఆమె గొప్ప దేశ భక్తురాలు, సంఘసేవా పరాయణురాలు, స్త్రీ విద్యా ప్రేమికురాలు, ఆమె సాహసం కలది, పట్టుదల కలది, త్యాగశీలత కలది. ఆమె చిరస్మరణీయురాలు, పొణకా కనకమ్మగారు ఆధునిక ఆంధ్రదేశ మహిళా స్ఫూర్తికి ప్రతీక.

★★★★★★

# 10. ఖద్దరు ఇస్మాయిల్, హజరాబీబీ

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

**1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

అ) 1926లో ఇస్మాయిల్ ఖద్దరు షాపు ప్రారంభించారు.

ఆ) ఆయన 1892లో జన్మించారు.

ఇ) గాంధీజీ ఖద్దరు దుకాణం ప్రారంభించమని చెప్పారు.

ఈ) ఇస్మాయిల్ చిన్నతనంలోనే వారి కుటుంబం నకరికల్లు నుండి తెనాలి వచ్చింది.

జ. 【ఆ】【ఈ】【ఇ】【అ】

**2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

అ) ఇస్మాయిల్ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.

ఆ) ఆయన శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు.

ఇ) గాంధీజీ 1945లో ఆంధ్రప్రదేశ్లో పర్యటించారు.

ఈ) ఆయన ప్రత్యక్ష స్వరాజ్య ఉద్యమంలో పాల్గొనాలనుకున్నారు.

జ. 【ఈ】【ఆ】【అ】【ఇ】

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. ఇస్మాయిల్ బాల్యం, విద్యాభ్యాసం వ్రాయండి.**

జ. మహమ్మద్ ఇస్మాయిల్ గుంటూరు జిల్లా నకరికల్లు గ్రామంలో 1892లో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మహమ్మద్.. మస్తాన్ సాహేబ్, కులుసుంబీ. వారి కుటుంబం నకరికల్లు నుండి తెనాలి వచ్చి స్థిరపడింది.

**2. ఇస్మాయిల్ చేసిన దేశ సేవలను వివరించండి.**

జ. గాంధీగారి పిలుపుతో తెనాలిలో ఇద్దరు దూకాణం ప్రారంభించారు. ఖద్దరు వ్యాప్తికి జీవితాంతం కృషి చేసారు. ఆయన పేరు కూడా ఖద్దరు ఇస్మాయిల్గా స్థిరపడిపోయింది. ఖద్దరు ఒకటే కాకుండా రాట్నాలు, దూది, చిలపలు, తకిలీలు మొదలైనవి కూడా అందుబాటులో ఉంచేవారు. ప్రజలందరినీ ఖద్దరు ధరించవలసినదిగా ప్రోత్సహించారు. ఆయన ఖద్దరు దుకాణం ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులకు స్వరాజ్య వేదిక. ఆయన ప్రత్యక్ష కార్యాచరణలోను పాల్గొన్నారు. శాసన ఉల్లంఘనం ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. లాఠీ దెబ్బలు తిన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో, వ్యక్తి సత్యాగ్రహంలో, కల్లు పాకల దగ్గర పికెటింగ్లో పాల్గొని అనేక సార్లు జైలు శిక్ష అనుభవించారు.

**3. హజరాబీబీ స్వభావం వ్రాయండి.**

జ. ఆమె భర్త అడుగుజాడలలో నడిచిన స్త్రీ భర్త మాటనే తన మాటగా భావించే తత్వం. భర్త ఆదర్శాలనే తన ఆశయాలుగా "మలచుకొన్న ఇల్లాలు. భర్త ఇంట్లో లేనప్పుడు ధైర్యంగా ఖద్దరు షాపును నిర్వహించారు. తెనాలి రైల్వేస్టేషన్ ధ్వంసం చేయడానికి ఏడేళ్ళ తన కుమారుని కూడా పంపిన ధీరవనిత ఆమె. తన పిల్లలను హిందీ పాఠశాలకు పంపారు. భర్త మరణించాక ప్రభుత్వం ఇస్తానన్న 5 ఎకరాల భూమిని తిరస్కరించింది. ఆమె ప్రతిఫలాన్ని స్వీకరించే తత్వం లేనిది. అన్న మాట ప్రకారం వినయాశ్రమానికి రెండున్నర ఎకరాల భూమినిచ్చింది.

★★★★★★

## 11. వేదాంతం కమలాదేవి

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

**1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

అ) కమలాదేవిగారికి కలకత్తాలో సుప్రభాదేవిగారు పరిచయమయ్యారు.

ఆ) ఆమెకు 12వ ఏటనే వివాహమయింది.

ఇ) ఆమె భర్తతో కలకత్తా వెళ్లారు.

ఈ) ఆమె నందలూరులో జన్మించారు.

జ 【ఈ】【ఆ】【ఇ】【అ】

**2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.**

అ) కమలాదేవిగారు కాకినాడలో దువ్వూరి సుబ్బమ్మగారితో కలిసి పనిచేశారు.

ఆ) ఆమె భర్తతో కాకినాడ తిరిగి వచ్చారు.

ఇ) ఆమె పెళ్లి కాగానే కలకత్తా భర్తతో వెళ్లారు.

ఈ కలకత్తాలో పేద స్త్రీలకు సహాయం చేశారు.

జ. 【ఇ】【ఈ】【ఆ】【అ】

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. వేదాంతం కమలాదేవిగారు కలకత్తాలో చేసిన సేవ వివరించండి.**

జ. వేదాంతం కమలాదేవిగారు కడపజిల్లా రాజంపేట తాలూకా నందలూరులో జన్మించారు. ఆమె 12వ ఏటనే వేదాంతం. కృష్ణయ్యతో వివాహం జరిగింది. ఆయన కలకత్తాలో వైద్యవిద్యార్థి ఆయనకు తోడుగా ఆమె కూడా కలకత్తా వెళ్లారు. కలకత్తాలో ఆమెకు సుప్రభాదేవితో పరిచయం కల్గింది. దేవిగారు సామాజిక కార్యకర్త దేశప్రజలకు ఆమె రకరకాల సేవలు చేసేవారు. ఆనాటి నుండి కమలాదేవి కూడా స్వాతంత్ర్య పోరాటంలో ప్రవేశించారు. కష్టాలలో ఉన్నవారిని ఆదుకొనేవారు. అమాయకపు గ్రామీణ స్త్రీలకు సహాయం చేసేవారు.

**2. కాకినాడలో కమలాదేవిగారు చేసిన సేవను వ్రాయండి.**

జ. కాకినాడలో దేశబాంధవి దువ్వూరి సుబ్బమ్మగారితో కలిసి విదేశీ వస్త్ర బహిష్కరణలో పాల్గొన్నారు. రాట్నంమీద నూలు తీయడం ఆమె నిత్యకృత్యమైంది. ఖద్దరు ప్రచారం కోసం ఎన్నో గ్రామాలు తిరిగారు. చాలా శ్రమపడి తిలక్ స్వరాజ్యనిధికి విరాళాలు సేకరించారు. ఆ కృషికి గాంధీగారు కూడా ఆమెను ప్రశంసించారు. కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలలో కార్యకర్తలను క్రమపద్ధతిలో నడిపించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఇలా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**3. కమలాదేవిగారి స్వభావం వ్రాయండి.**

జ. కమలాదేవిగారిది కష్టాలలో ఉన్నవారిని ఆదుకొనే స్వభావం, గ్రామీణ స్త్రీలకు సహాయపడేవారు. ఆమెకు కృషి, పట్టుదల ఎక్కువ. ఏ పని మొదలు పెట్టినా ముందడుగే తప్పు వెనుకడుగు లేదు. ఆమె దేశభక్తురాలు. అరెస్టులకూ, జైళ్లకూ భయపడే స్వభావం కాదు.

★★★★★★★

## 12. దిగుమర్తి జానకీబాయమ్మ

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

### 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) జానకమ్మగారు స్కూల్ ఫైనల్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు.

ఆ) ఆమెకు 13వ ఏట వివాహమయింది.

ఇ) మద్రాసు క్వీన్ మేరీ కళాశాలలో ఆమె ఇంటర్మీడియట్ చదివారు.

ఈ) ఆమె విశాఖపట్నంలో జన్మించారు.

జ. [ఈ] [ఆ] [అ] [ఇ]

### 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) రామస్వామిగారు ఉద్యోగం వదిలేశారు.

ఆ) ఆయన గుంటూరు సబ్ కోర్టులో శిరస్తాదారుగా ఉద్యోగంలో చేరారు.

ఇ) ఉద్యోగం వదిలాక పినాకినీ ఆశ్రమంలో పనిచేశారు.

ఈ) ఆయనకు వివాహము ఉద్యోగానికి ముందే అయింది.

జ. [ఈ] [ఆ] [అ] [ఇ]

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. దిగుమర్తి జానకమ్మగారి బాల్యం, విద్యాభ్యాసం వ్రాయండి.**

జ. దిగుమర్తి జానకమ్మగారు 1902 నవంబరు 30న విశాఖపట్నంలో జన్మించారు. మల్లెమడుగుల బంగారయ్య, లలితాంబ దంపతులు వారి తల్లిదండ్రులు. బంగారయ్యగారు స్వాతంత్ర్య సమరయోధులు, చదువుకొనే రోజుల్లోనే జానకమ్మగారు దక్షిణాఫ్రికాలో గాంధీగారు చేస్తున్న ఉద్యమాలకు విరాళాలు పోగుచేశారు. బందరు జాతీయ కళాశాల స్థాపనకు విరాళాలు జోలె పట్టారు. ఆమెకు 13వ ఏటనే దిగుమర్తి రామస్వామిగారితో వివాహమయ్యింది. పెళ్లయ్యాక, ఆమె తన చదువును కొనసాగించారు. స్కూల్ ఫైనల్ పరీక్షలలో ఉన్నత స్థానం సాధించారు. అందుకామెకు లేడీ పెట్లాండ్ పతకం లభించింది. భర్త ప్రోత్సాహంతో మద్రాసు వెళ్లి క్వీన్ మేరీ కళాశాలలో చదివి ఇంటర్మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణురాలయ్యారు. తర్వాత గుంటూరు శారదానికేతన్లో పనిచేశారు.

**2. జానకమ్మగారు చేసిన దేశసేవను వివరించండి.**

జ. ఆమె, భర్తతో కలిసి పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు చేశారు. ఢిల్లీలో జరిగిన జాతీయ విద్యాసభలో పాల్గొన్నారు. కాకినాడలో కాంగ్రెసు మహాసభలలో పాల్గొన్నారు. లాహోర్లో కాంగ్రెసు మహాసభలలో పాల్గొన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానంలో పాల్గొన్నారు.

**3. జానకమ్మగారి స్వభావం వ్రాయండి.**

జ. జానకమ్మగారికి దేశభక్తి ఎక్కువ. ఆత్మాభిమానం ఉన్న మహిళ. క్షమాపణ చెప్పకుండా జైలులోనే ప్రసవించిన ధీరవనిత. భర్తను అరెస్టు చేసినా భయపడలేదు. ప్రజల్ని ఉత్తేజపరిచేవారు. జానకమ్మగారు గొప్ప ధైర్యవంతురాలు, పోలీసులు ఎంత బాధించినా ఆమె ముఖంలో చిరునవ్వు పోలేదు. తన సంయమనంతో అధికారులే సిగ్గుపడేలా చేసిన యోగిని.

★★★★★★★

## 13. కల్లూరి తులసమ్మ

★అవగాహన - ప్రతిస్పందన

సంఘటన క్రమం:

### 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) కల్లూరి తులసమ్మగారు భర్త అనుమతితో సంసార బంధనాలు వదిలేరు.

ఆ) ఆమె పెదరావూరులో జన్మించారు.

ఇ) ఆమె బంధనాలు తెంచుకొని చరఖా చేబట్టింది.

ఈ) ఆమెకు రంగయ్యగారితో వివాహమయింది.

జ. [ఆ] [ఈ] [అ] [ఇ]

### 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఏడుగురిని ప్రభుత్వం కల్పించింది.

ఆ) ఆమె క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.

ఇ) ఆమెను అరెస్టు చేసి జైలులో పెట్టారు.

ఈ) తులసమ్మగారు కాల్పులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

జ [ఆ] [అ] [ఈ] [ఇ]

★వ్యక్తీకరణ - సృజనాత్మకత

◆ప్రశ్నలు జవాబులు:

**1. కల్లూరి తులసమ్మగారి బాల్యం, విద్యాభ్యాసం వ్రాయండి.**

జ.. కల్లూరి తులసమ్మగారు 1910వ సంవత్సరం డిసెంబరు 25న గుంటూరు జిల్లా పెదరావూరులో జన్మించారు. కొడాలి కృష్ణయ్య, సీతమ్మలు ఆమె తల్లిదండ్రులు. ఆమె ప్రాథమిక విద్యాభ్యాసం పెదరావూరులో జరిగింది. ఆమె చాలా తెలివైనది. ఆమె జీవితం పైన, జీవన విధానంపైనా గాంధీజీ ప్రభావం పడింది. ఆమెకు కల్లూరి రంగయ్యగారితో బాల్య వివాహమయ్యింది. భర్త గారి అనుమతితో సంసార బంధనం వదిలింది.

**2. కల్లూరి తులసమ్మగారి సేవాకార్యక్రమాల గురించి వ్రాయండి.**

జ. అన్నిటినీ వదిలి ఆమె దేశసేవకే అంకితమైపోయారు. రాట్నం తిప్పడం తన జీవన కర్తవ్యంగా ఆమె భావించారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. తెనాలి కోర్టులో పికెటింగ్ చేశారు. నినాదాలు చేశారు. అరెస్టయ్యారు. కఠిన కారాగార శిక్ష అనుభవించారు. తన సర్వసంపదనూ గాంధీగారికిచ్చేసింది. గ్రామగ్రామం తిరిగి ఖాదీ ఉద్యమం గురించి ప్రచారం చేస్తుండేది. సర్వోదయ ఉద్యమంలో పాల్గొన్నారు. ఖాదీ అమ్మకంతో వచ్చిన డబ్బుతో పెదరావూరులో ఇల్లు కొన్నారు. అది గుంటూరు ఖాదీ సంస్థకు విరాళంగా ఇచ్చారు. గాంధేయ మార్గాన్ని పూర్తిగా విశ్వసించారు. పరిపూర్ణంగా అమలు జరిపిన ఆచారణ శీలి ఆమె.

**3. తులసమ్మగారి స్వభావం వ్రాయండి.**

జ. కల్మషం తెలియని దేశ సేవకురాలు. దేశసేవ కోసం తన భర్త అనుమతితో సంసార జీవితం వదిలేశారు. దేశసేవను మనసారా ప్రేమించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని ధారపోశారు. తన జీవిత సుఖాలను త్యాగం చేశారు. గాంధీ సిద్ధాంతాలను పూర్తిగా నమ్మారు. గాంధీగారు తన ఆత్మకథలో చెప్పిన నిరాడంబరత, స్వావలంబన. అపరిగ్రహం, బ్రహ్మచర్యం అనే నాల్గింటిని తులసమ్మగారు తన జీవితంలో కచ్చితంగా అమలు జరిపారు. అదీ తులసమ్మగారి స్వభావం.

★★★★★★★

## 14. ద్వారబంధాల చంద్రయ్య

**★అవగాహన - ప్రతిస్పందన**

**సంఘటన క్రమం:**

### 1. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) చంద్రయ్య బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసాడు.

ఆ) సన్నిహితులే ఆయనను చంపేసారు.

ఇ) చంద్రయ్య బోదలూరులో జన్మించారు.

ఈ) బ్రిటిష్ ప్రభుత్వం రూ.1000లు రివార్డ్ ఆయనను తెచ్చిన వారికి ఇస్తామని ప్రకటించింది.

జ 【ఇ】【అ】【ఈ】【ఆ】

### 2. క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి.

అ) చంద్రయ్య బురదకోటను తన స్థావరం చేసుకొన్నాడు.

ఆ) ఆయన బొబ్బిలిలో జన్మించాడు.

ఇ) బ్రిటిష్వారి దౌర్జన్యాలను ఎదిరించాలనుకున్నాడు.

ఈ) కిర్లంపూడిలో ఆయనను చంపేసారు.

జ. 【ఆ】【ఇ】【అ】【ఈ】

**★వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**◆ప్రశ్నలు జవాబులు:**

**1. బోదలూరుకు చెందిన ద్వారబంధం చంద్రయ్య గురించి వ్రాయండి.**

జ. చంద్రయ్య తూర్పు గోదావరి జిల్లాలోని బోదలూరు నివాసి, రంప పోరాటంలో ప్రముఖుడు. ఆ రోజులలో బ్రిటిష్ అధికారులు గిరిజనులను దోపిడీ చేసేవారు. వడ్డీ వ్యాపారులు కూడా గిరిజనులను దోపిడీ చేసేవారు. గిరిజనుల ధనమాన ప్రాణాలకు రక్షణ ఉండేది కాదు, చంద్రయ్య ఆ దుర్మార్గాలకు ఎదురు నిల్చాడు. బ్రిటిష్ సైన్యాలతో పోరాడాడు.. అడ్డతీగల పోలీస్ స్టేషన్ ముట్టడించాడు. దానిని తగులబెట్టాడు. అతనిని పట్టిచ్చినవారికి రూ.1000లు బహుమతిని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది. ఆయన అనుచరులే ఆయనను కుట్రచేసి 1880 ఫిబ్రవరి 12వ తేదీన చంపివేశారని. చరిత్రకారులు అంటున్నారు.

**2. శరభవరానికి చెందిన ద్వారబంధాల చంద్రయ్యను గురించి వ్రాయండి.**

జ. శరభవరానికి చెందిన మాధవస్వామిగారు చెప్పిన దాని ప్రకారం చంద్రయ్య బొబ్బిలిలో జన్మించాడు. నరసమ్మ, లక్ష్మయ్యలు ఆయన తల్లిదండ్రులు. కొన్ని కారణాలవల్ల ఆయన నెల్లిపూడిలో పెరిగాడు. ఆయనకు స్వాతంత్ర్య కాంక్ష ఎక్కువ. బ్రిటిష్ వారి దౌర్జన్యాలను ఎదిరించడానికి బురదకోటను తన స్థావరంగా చేసుకొన్నాడు. పేదలకు గంజి కేంద్రాలను నెలకొల్పాడు. యువవీరులని సమీకరించాడు. బ్రిటిష్ మీద పోరాడాడు. వ్యాపారులను కొల్లగొట్టాడు. అది పేదలకు పంచాడు. ముట్టడించిన బ్రిటిష్ సైన్యాల చేతిలో గాయపడ్డాడు. శరభవరం చేరాడు. లక్ష్మమ్మ సేవలు చేసింది. ఆమెను పెళ్ళాడాడు. పిల్లలను కన్నాడు. 1891 ఫిబ్రవరి 23న స్థానిక జమిందారులు, బ్రిటిష్వారు కలిసి ఆయనను కిర్లంపూడిలో కిరాతకంగా చంపారు.

🙏🏻సమాప్తము🙏🏻